# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 160

VEKUVA SAMAYAM TELUGU DAILY

★ Mahabubnagar ★ Hyderabad ★ Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శనివారం 04 జూలై 2026








సింధు జలాల ఒప్పందం(ఇండస్ వాటర్స్ ట్రీటీ–IWT)పై పాకిస్థాన్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది భారత్. సరిహద్దుల్లో ఉగ్రవాదానికి పాక్ తన మద్దతును తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఐడబ్ల్యూటీ అమలును నిలిపివేయాలనే తమ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఆ దేశం అంతర్జాతీయ వేదికలపై చేస్తున్న ప్రచారం, బెదిరింపు వ్యాఖ్యలు తమ నిర్ణయాన్ని ఏమాత్రం ప్రభావితం చేయవని తేల్చిచెప్పింది.

**సమయం ప్రతినిధి:** ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. 'సరిహద్దుల్లో ఉగ్రవాదానికి పాక్ శాశ్వతంగా స్వస్తి పలకాలి. అప్పటివరకు భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినంత కాలం సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తాం' అని అన్నారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడంతో.. భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేసిందని ఆయన గుర్తుచేశారు. కాగా.. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం సింధు నది, దాని ఉపనదుల జలాల పంపిణీ, వినియోగాన్ని నియంత్రిస్తోంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాక్ ఈ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశాయి. అయితే మారుతున్న పరిస్థితులు, సరిహద్దు ఉగ్రవాదం నేపథ్యంలో ఒప్పందం కొనసాగింపుపై భారత్ తన వైఖరిని కఠినతరం చేసింది. ఇటీవల పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ ఈ డీల్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమల్లో ఉందని వ్యాఖ్యానించారు. ఇక.. ఆ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. ఒప్పందం పునరుద్ధరణ జరక్కపోతే అణు ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలన్నారు.




రామ్ మందిర్ విరాళాల వివాదంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శుక్రవారం స్పందించింది. అయోధ్య హుండీల నుంచి డబ్బులు దొంగతనం చేయటంపై ఆర్ఎస్ఎస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సంఘటన ఎంతో బాధ కలిగించిందని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోసబలే న్యూఢిల్లీ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో.. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.

**సమయం ప్రతినిధి:** ఆలయ నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. దత్తాత్రేయ హోసబలే తన ప్రసంగంలో.. 'ఈ ఘటన కోట్లాది మంది రామభక్తుల నమ్మకాన్ని, హిందూ సమాజం సెంటిమెంట్లను తీవ్రంగా గాయపరిచింది. ఈ ఘటన కారణంగా మేము తీవ్ర ఆవేదనకు, ఆగ్రహానికి గురయ్యాం. ఈ దురదృష్టకర సంఘటనను హిందూ వ్యతిరేక, దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థం కోసం వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. హిందూ సమాజంపై, సనాతన ధర్మంపై బురద జల్లడానికి ఈ వివాదాన్ని ఒక అస్త్రంగా మలచుకునే కుట్రలు జరుగుతున్నాయి'. 'ఈ కష్టసమయంలో హిందూ సమాజమంతా ఎంతో ఓపికను, నిగ్రహాన్ని ప్రదర్శించాలి. తప్పుడు ప్రచారాలను నమ్మకుండా.. శత్రువుల కుట్రలను తిప్పికొట్టడానికి అందరూ ఐక్యమత్యంగా ఉండాలి. రామమందిరం ఎన్నో తరాల పోరాటాలు, కోట్లాది మంది త్యాగాల ఫలితంగా నిర్మితమైంది. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఆలయ ట్రస్ట్ పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం నాకు ఉంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతు భరోసా నిధుల విడుదలలో రేవంత్ సర్కార్ రికార్డు



రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**హైదరాబాద్:** ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.




**హైదరాబాద్ :** నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవదానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36 గంటల పాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదానమని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో పనిచేస్తోందని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వైద్య రంగ బలోపేతానికి పెద్దపీట వేస్తూ గత రెండున్నరేళ్ల కాలంలోనే 15 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, తాజాగా మరో 6,238 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను నిరంతరం విస్తరిస్తున్నామని, ఉస్మానియా వైద్యుల ఘనతతో తెలంగాణ వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్:** ఆధార్‌లో ఈమెయిల్ ఐడీ అప్‌డేట్ చేసుకోవాలనుకుంటున్నారా. అయితే, ఇది మీ కోసమే. ఆధార్‌లో ఈమెయిల్ ఐడీ అప్‌డేట్ చేసుకోవాలన్నా లేదా కొత్తగా యాడ్ చేసుకోవాలన్నా ఇకపై ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిన పని లేదు. యూనిక్యూ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI) తాజాగా, అద్భుతమైన అప్‌డేట్‌ను ఆధార్ యూజర్ల కోసం అందుబాటులోకి తెచ్చింది. ఆధార్ సెంటర్‌కు వెళ్లకుండా మొబైల్ యాప్‌లోనే ఆధార్‌లో ఈమెయిల్ ఐడీ అప్‌డేట్ లేదా కొత్తగా యాడ్ చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. జులై 1, 2026 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు 6 నెలల పాటు ఎలాంటి ఖర్చు లేకుండా యాప్ ద్వారా ఈమెయిల్ ఐడీ అప్‌డేట్ లేదా కొత్తగా యాడ్ చేసుకోవచ్చు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ అప్‌డేట్‌కు భారీ స్థాయిలో స్పందన వస్తోంది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 2,50,000 మంది తమ ఈమెయిల్ ఐడీలను విజయ వంతంగా అప్‌డేట్ చేసుకున్నారు. ఆధార్‌తో ఈమెయిల్ ఐడీని లింక్ చేయడం ద్వారా మరింత భద్రత లభిస్తుంది.







**హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు.

# సీఎం మిడ్జిల్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, జూలై 3 (సమయం ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం మిడ్జిల్ మండల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం పరిశీలించారు. హెలిప్యాడ్, విగ్రహాల ఆవిష్కరణ స్థలం, బహిరంగ సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆమె సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా హెలిప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్ అక్కడ కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, పోలీసు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డా. బి.ఆర్. అంబేద్కర్, మాజీ జడ్పీ చైర్మన్ దివంగత ధ్యాప గోపాల్ రెడ్డి విగ్రహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్న నేపథ్యంలో పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బహిరంగ సభా ప్రాంగణంలో వేదిక, సీటింగ్, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వీఐపీ వాహనాల రాకపోకలు, ప్రజల ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ఏర్పాట్లలో పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు, గ్రీన్‌రూములు, పారిశుద్ధ్యం, సౌండ్ సిస్టమ్,



విద్యుత్ దీపాలు, అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు వంటి అన్ని సౌకర్యాలు సమయానికి సిద్ధంగా ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నైతికతకు మతం సరిపోదా?

మానవజీవితంలో మతం పాత్ర గురించి ఘనంగా చెప్పి రాజకీయాలను దాని చుట్టూ తిప్పేవారికి సవాళ్లు బయటి నుంచి కంటే లోపల నుంచే ఎక్కువగా వస్తాయి. అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగ వ్యవహారమే ఇందుకు నిదర్శనం. దేశ రాజకీయాలను మత ఆలోచనలతో విపరీతంగా ప్రభావితం చేసిన రామాలయ ఉద్యమం చివరికి అవినీతిలో ఇంతగా చిక్కుకుపోతుందని ఎవరూ ఊహించలేదు. దశాబ్దాల ఆందోళనలు, వివాదాల అనంతరం సుప్రీంకోర్టు తీర్పుతో ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైన తర్వాత కేంద్ర ప్రభుత్వం అవినీతికి ఆస్కారం లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తుందని భక్తకోటి విశ్వసించింది. వందల వేలకోట్ల ఆదాయం వచ్చే ఆలయాల నిర్వహణపై కట్టుదిట్టమైన చట్టపరమైన ఏర్పాట్లు లేకపోతే పరిస్థితి ఏమవుతుందనటానికి రామాలయ వ్యవహారానికి మించిన ఉదాహరణ మరొకటి ఉండదు. ఆలయాలపై ప్రభుత్వాల పర్యవేక్షణ ఉండకూడదని వాదించే వారికి ఇప్పుడు ఎటూ పాలుపోవటం లేదు. రామాలయ నిధుల దుర్వినియోగంపై కొన్ని నెలలకైనా ఏదోవిధంగా దర్యాప్తు పూర్తి అవుతుంది. దోషులుగా తేలిన వారికి ఏదోరకమైన శిక్షలూ పడతాయి. అంతటితో ఈ సమస్య ముగిసిపోతుంది. కేంద్రంతో పాటు యూపీ ప్రభుత్వం కూడా చట్టపరంగా చేయగలిగినదంతా చేసి నైతిక ధర్మాన్ని నిలబెట్టామని గొప్పగా చెప్పుకోవచ్చు. కానీ నైతికధర్మం, నైతిక ప్రవర్తనలో మనం చాలా దిగజారిపోతున్నామని గుర్తించటానికి రామాలయ నిధుల దుర్వినియోగం ఒక సందర్భాన్ని సమకూర్చుతోంది. మతంతోనే మానవజీవితంలో నైతికత పుట్టలేదు. మనుషులు మనుగడకోసమే నైతిక నియమాలను ఏర్పరచుకున్నారు. రాతకోతలు తెలియని, మతగ్రంథాల్లేని వేల ఏళ్ల నాటి ఆదిమసమాజాల్లో కూడా మంచిచెడులను నిర్దేశించే నైతిక నియమాలు ఉన్నాయి. మతాలు పుట్టి వ్యవస్థీకృతం అయిన తర్వాత నైతిక నియమాలను దేవుళ్లే నిర్దేశించారనీ, వాటిని ఉల్లంఘించే వారిని ఇహలోకంలోనూ పరలోకంలోనూ కఠినంగా శిక్షిస్తారనే భావాలకు చాలా ప్రాధాన్యం వచ్చింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని హిందూమతం అవిచ్ఛిన్నంగా బలంగా కొనసాగుతోందని మనం ఎంతైనా చెప్పుకోవచ్చు. కానీ అది నైతికతనూ, చట్టబద్ధ నడవడినీ ప్రజల్లో నెలకొల్పేవిధంగా ప్రేరేపిస్తోందా? అంటే గట్టిగా చెప్పలేం. మతనమ్మకాలనూ విధులనూ నిష్ఠగా ఆచరించటానికీ రోజువారీ జీవితంలో నైతికప్రవర్తనకూ మధ్య లంకె కుదరటం లేదు. 1982లో ప్రముఖ రచయిత, చరిత్రకారుడు, పాత్రికేయుడైన కుష్వంత్ సింగ్ 'ఉయ్ ఇండియన్స్' అనే పుస్తకాన్ని రాశారు. అప్పటికే ఆయన మతానికీ నైతిక ప్రవర్తనకూ మధ్య సంబంధం ఎంత బలహీనంగా మారిపోయిందో స్పష్టంగా తెలిపారు. మతానికి కేంద్రంగా ఉండాల్సిన నైతికత ఆచరణలో తొలగిపోయిందనీ దాని స్థానంలో వట్టి ఆచారాలు, సంప్రదాయాలు మాత్రమే మిగిలిపోయాయనీ వ్యాఖ్యానించారు. కులవ్యవస్థలో ప్రజలు ఒదిగి ఉండటానికి, గోసంరక్షణలాంటి విషయాలకు ప్రాధాన్యం ఇవ్వటానికి మాత్రమే మతం పరిమితం అయిపోతోందనీ విమర్శించారు. పూజలు చేయటం, దేవాలయాలకు వెళ్లటం, ఉపవాసాలు పాటించటం, తీర్థయాత్రలకు తరలిపోవటం, శుభముహూర్తాలను ఆచరించటం కంటే నైతికవర్తనకు ఎక్కువగా మతం దోహదం చేయాలనీ, కానీ అదెక్కడా కనపడటం లేదని ఘాటుగా విమర్శించారు. మతానికీ నైతికతకూ ఉండాల్సిన సంబంధం గురించి కుష్వంత్‌సింగ్ ఒక్కరే చెప్పలేదు. ఆధునిక సామాజికశాస్త్రానికి ఆద్యుడుగా భావించే మాక్స్‌వెబర్ కూడా నైతికతకూ సమాజ అభివృద్ధికి మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. శ్రామిక వృత్తులను పవిత్రమైనవిగా భావించటంతో పాటు కష్టపడి పనిచేయటాన్ని దేవుడికి సేవ చేసినట్లుగా పరిగణించటం, సమయపాలన, పొదుపు, ఒప్పందాలను గౌరవించటం లాంటివి ప్రొటెస్టంట్ మతంలో ప్రధాన నైతిక అంశాలుగా ఉన్నాయనీ, అవే పాశ్చాత్య దేశాల అభివృద్ధికి చోదకశక్తులుగా పనిచేశాయనీ వెబర్ సూత్రీకరించారు. దీంతో అందరూ ఏకీభవించకపోవచ్చు. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇవి ఉన్నాయనీ వాదించొచ్చు. కానీ వృత్తులను తక్కువగా చూడటం, శ్రమచేసే వారిని హీనంగా పరిగణించటం మన సమాజంలో ఇప్పటికీ ఉంది. ఇదెంతగా గతంలో మన అభివృద్ధిని కుంగదీసిందో లోతుగా పరిశోధిస్తే గానీ పూర్తి నిజాలు తెలియవు. రాజ్యవంశాల ఘనతలను చెప్పుకోవటానికీ, ప్రజాస్వామ్యం మొదలుకుని అన్నిటికి మనమే ఆద్యులమని ప్రకటనలు చేయటానికీ చరిత్ర రచనను పరిమితం చేయాలని మనం గట్టిగా ప్రయత్నిస్తున్నాం. పాఠ్యపుస్తకాలను అటువంటి చరిత్రతో నింపటానికే కసరత్తులు జరుగుతున్నాయి. తమ శ్రమతో, నైపుణ్యంతో సమాజం నడవటానికి కారణమైన వారికంటే పైవర్గాలకు పెద్దపీటవేసి వాళ్లకే విగ్రహపూజలు చేయటం మనకు అలవాటు. అదిప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. అనైతిక ప్రవర్తనలను కట్టడిచేసే పదునును మతం కోల్పోతున్న దృశ్యం మనకు అడుగడుగునా కనపడుతుంది. ప్రతి పాపానికీ పరిహారం ఉంటుందనే ఆలోచన నైతికతను నిలదొక్కుకోనీయదు. ఘోరాలనూ నేరాలనూ రకరకాల ప్రాయశ్చిత్తాలతో కడిగేసుకుందామనే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. అందుకే మనం అవినీతిని తగ్గించలేక పోతున్నాం. మన చట్టాలు ఘనంగా ఉంటాయి. హీనంగా అమలవుతాయి. ప్రపంచ దేశాల్లోని అవినీతిని అంచనా వేసే 'ట్రాన్సపరన్సీ ఇంటర్‌నేషనల్' అంచనాల ప్రకారం మన దేశంలో నైతికత ఏ మాత్రం మెరుగవ్వటం లేదు. 2016లో భారత్ ర్యాంకు 79 ఉంటే 2025 నాటికి అది 91కి పెరిగింది. ఓటర్లకు డబ్బులను పంచటంలో మనం ఎవ్వరికీ అందనంత స్థాయిలోకి వెళ్లిపోతున్నాం. ఎన్నికలప్పుడు ఒక్కో కుటుంబానికి వేల రూపాయలు చెల్లించటం దక్షిణాది రాష్ట్రాల్లో సర్వసాధారణమైంది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో లక్ష నుంచి లక్షా ముప్పయి అయిదు వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినట్లు అంచనాలు ఉన్నాయి. ఇందులో అధికారికంగా, చట్టబద్ధంగా ఖర్చుపెట్టింది 10శాతం లోపుగానే ఉంటుంది. మిగతాదంతా అనైతికంగా ఖర్చుపెట్టిందే. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ ఇంతగా ఎన్నికలపై అక్రమ ధనప్రభావం లేదు. అవినీతి సర్వవ్యాప్తం అవ్వటంతో అక్కడక్కడా నీతిగా వ్యవహరించే ఉద్యోగులనూ, పద్ధతి ప్రకారం పన్నులుకట్టే వ్యాపారులనూ, పారిశ్రామికవేత్తలనూ అనుమాన దృష్టితో చూడటమే కాదు.. వాళ్లను అబద్ధాలకోరులుగా భావించటమూ జరుగుతోంది. నిజాయితీగా వ్యవహరించేవారు.. మేం అలా ఉన్నామని.. అవసరార్థం ఎక్కడైనా చెప్పుకోవటం కూడా ఇబ్బందిగా మారటం కంటే దురవస్థ మరొకటి ఉండదు. ట్రాన్సపరన్సీ ఇంటర్‌నేషనల్ లాంటివి పరిమిత సమాచారంతోనే అవినీతిపై ర్యాంకులు ఇస్తున్నాయి. అన్ని రంగాల్లో అవినీతినీ దానివల్ల పోగుపడిన నల్లధనాన్నీ అంచనా కట్టటం కూడా అంత తేలికగా వీలుకావటం లేదు. 2016లో ఆర్భాటంగా చేసిన నోట్ల రద్దు అవినీతిపై ఎలాంటి ప్రభావం చూపించలేదు. ఆర్థికవ్యవస్థను ఒడుదుడుకులకు గురిచేసి ప్రజలను ఇబ్బందుల పాలుచేయటం కంటే సాధించింది ఏమీ లేదు. 1985 నాటికే దేశంలో నల్లధనం జీడీపీ (దేశీయ స్థూల ఉత్పత్తి)లో 15 నుంచి 21శాతానికి సమానంగా ఉంటుందని అంచనాలు వచ్చాయి. 2000 నాటికి అది 23 నుంచి 26శాతానికి చేరుకుంది. ప్రముఖ ఆర్థికవేత్త అరుణ్‌కుమార్ అంచనాల ప్రకారం 2012--13 నాటికి అది జీడీపీలో 62శాతానికి సమానంగా ఉంది. అప్పుడు జీడీపీ రూ.93 లక్షల కోట్ల రూపాయలు. అంటే 57 లక్షల కోట్లు నల్లధనం రూపంలో ఉంది. 2025-26లో మన జీడీపీ రూ.323 లక్షల కోట్లు. అరుణ్‌కుమార్ అంచనాల ప్రకారం నల్లధనాన్ని లెక్కకడితే అది రూ.200 లక్షల కోట్లు అవుతుంది. నల్లధనం అంటే డబ్బురూపంలో ఉండేదే కాదు. నిజానికి డబ్బురూపంలో ఉండేది చాలా తక్కువ. భూములు, బంగారం, బినామీ ఆస్తులు, షెల్‌కంపెనీలు, విదేశాల్లోని ఆస్తులు లాంటి ఎన్నోరూపాల్లో అది ఉంటుంది. మతం నైతిక ప్రవర్తనకు తోడ్పడకపోతే జరిగే అనర్థం అంతా ఇంతాకాదు. సమాజంలో లౌకిక, హేతువాద, ఆధునికతత్వ భావాలున్నా, వాటి ఆధారంగా నైతిక ప్రవర్తనతో వ్యవహరించే వారి సంఖ్య చాలా స్వల్పం. మతనమ్మకాలే అత్యధికులను ప్రభావితం చేస్తున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు 1,605 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత

# ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ డి. జానకి





**మహబూబ్‌నగర్, జూలై 3 (సమయం ప్రతినిధి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం మిడ్జిల్ మండల పర్యటన నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ డి. జానకి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ మార్గాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సీఎం సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసు శాఖ సూచించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపి, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి మిడ్జిల్‌లోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. సీఎం పర్యటన ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా జరిగేలా అప్రమత్తంగా, సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సీఎం పర్యటనకు మొత్తం 1,605 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 2 మంది ఎస్పీలు, 5 మంది అదనపు ఎస్పీలు, 13 మంది డీఎస్పీలు, 46 మంది సీఐలు, 90 మంది ఎస్సైలు, 410 మంది ఏఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్లు, 795 మంది కానిస్టేబుళ్లు, 235 మంది హోంగార్డులు విధులు నిర్వహించనున్న ట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ





**దేవరకొండ: జూలై 3 (సమయం ప్రతినిధి) :** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజానికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా చేయడం, యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించడం, మానవతా సేవా భావాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీ డా. యేకుల రాజారావు గారు, యేకుల సురేష్, పంబాల పర్వతాలు, దినకర్, సేవా నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్య సిబ్బంది పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## దేశంలోనే తొలిసారి.. ఈ-వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ

మొదటి పేజీ తరువాయి

దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్(Hawker) 800A విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800ఏ విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## మాజీ డీజీపీలకు సెక్యూరిటీ తగ్గింపు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగింపు

హైదరాబాద్ : భద్రతా ఏర్పాట్ల విషయంలో తెలంగాణ పోలీస్ శాఖ కీలక మార్పులు చేసింది. మాజీ డీజీపీలు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న పలువురు పోలీసు అధికారులకు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్ వాహనాలను ఉపసంహరించుకుంది. అలాగే పలువురు వీఐపీలు, అధికారులకు ఉన్న గన్‌మెన్ల సంఖ్యను కూడా తగ్గించింది. ఇంటెలిజెన్స్ నివేదికలు, రాష్ట్రంలో మారిన భద్రతా పరిస్థితులు, ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ పోలీస్ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. పలువురు మాజీలు, రిటైర్డ్, కీలక ఉన్నతాధికారులకు భద్రత, వాహనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సెక్యూరిటీ రివ్యూ చేపట్టిన అధికారులు.. ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. మాజీ డీజీపీలు, రిటైర్డ్ ఐపీఎస్‌లు, కీలక పదవుల్లో ఉన్న ఉన్నతాధికారులకు ఇప్పటివరకు కల్పిస్తున్న బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్ వాహనాలను తొలగిస్తూ.. పోలీస్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో కొంతమంది అధికారులు, మాజీ అధికారులకు సెక్యూరిటీని కూడా తగ్గించింది. ఏకంగా 100 మంది అధికారులకు సెక్యూరిటీ, వాహనాలను తగ్గించినట్లు తెలుస్తోంది.ఈ నిర్ణయంతో మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మతో పాటు పూర్ణచందర్‌రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ చంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటీ నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా వంటి మాజీ ఉన్నతాధికారులకు వాహనాలను తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌తో పాటు కొంతమంది ప్రస్తుత ఉన్నతాధికారులు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు కూడా ఈ మార్పులు వర్తించనున్నాయని పేర్కొన్నారు.బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలతో పాటు మాజీ డీజీపీలకు కేటాయించిన ఎస్కార్ట్ వాహనాలను కూడా వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పోలీస్ శాఖ నిర్ణయించింది. మరోవైపు.. పలువురు రాజకీయ నాయకులు, మాజీ ఉన్నతాధికారులకు కేటాయించిన గన్‌మెన్ల సంఖ్యను కూడా తగ్గించారు. ఎక్కువ మందికి 1+1 భద్రతా విధానం (ఒక వ్యక్తిగత భద్రతా సిబ్బంది, ఒక డ్రైవర్/సహాయకుడు) మాత్రమే కొనసాగించేలా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో నక్సలిజం ప్రభావం భారీగా తగ్గిపోవడం.. ఇంటెలిజెన్స్ బ్యూరో ఇచ్చిన తాజా భద్రతా నివేదికలు.. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వంద మందికి పైగా వీఐపీలకు కల్పిస్తున్న భద్రతను సమీక్షించి.. అవసరమైన వారికి మాత్రమే స్పెషల్ సెక్యూరిటీని కొనసాగించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.అయితే.. ఈ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిపక్ష నేతలు, మాజీ పోలీస్ ఉన్నతాధికారులను టార్గెట్‌గా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం వారికి భద్రతను తగ్గిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోగా.. ఈ నిర్ణయాన్ని ఆయన తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. వారం రోజుల పాటు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని తొలగించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

## సెంటిమెంట్ నమ్ముకుంటున్న పార్టీలు

హైదరాబాద్ : తెలంగాణ సమాజం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలం నాటి ఉద్వేగాలను దాటి పుష్కరం దాటిపోయింది. గ్లోబల్ సిటీగా మారిన హైదరాబాద్ అభివృద్ధిని అందుకోవడం, నిరుద్యోగ నివారణ, ఉపాధి అవకాశాల సృష్టి, ఆర్థిక స్వావలంబన వంటివి నేటి తరం ఓటర్ల అసలు సిసలైన ప్రాధాన్యతలు. కానీ, దురదృష్టవశాత్తూ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మాత్రం నేటికీ పాత చింతకాయ పచ్చడి లాంటి 'తెలంగాణ సెంటిమెంట్' అస్త్రాన్నే నమ్ముకుని రాజకీయం చేయాలని చూడటం ఒక విచిత్రమైన అజెండా సంక్షోభాన్ని కళ్ళకు కడుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలను ఆకట్టుకునే బలమైన సామాజిక, ఆర్థిక అజెండాలు లేదా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడంలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే పార్టీలు మళ్లీ ప్రాంతీయ విభేదాలను రాజేస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాజకీయ పార్టీల సెంటిమెంట్ పిచ్చి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి నటుడు ప్రియదర్శి కథానాయకుడిగా వస్తున్న 'ఇడుపు కాయితం' సినిమా వివాదమే ఒక తాజా ఉదాహరణ. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్ర టైటిల్‌పై సోషల్ మీడియాలో ఎవరో ఇద్దరు నెటిజన్లు "దీనికి ఆంధ్రాలో తెలుగు డబ్బింగ్ అవసరమా?" అంటూ అజ్ఞానంతో, వ్యంగ్యంగా కామెంట్లు చేశారు. నిజానికి తెలంగాణ యాసలో 'ఇడుపు కాయితం' అంటే విడాకుల దరఖాస్తు లేదా భార్యాభర్తలు విడిపోయేటప్పుడు రాసుకునే అంగీకార పత్రం అని అర్థం.కొందరు నెటిజన్ల వెకిలి చేష్టలను, అజ్ఞానపు ట్రోల్స్‌ను పట్టుకుని.. ఇక్కడి రాజకీయ పార్టీలు, మేధావుల బృందాలు దానిని ఏకంగా తెలంగాణ అస్థిత్వంపై, యాసపై ఆంధ్రా వాళ్ళు చేస్తున్న దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం. ఒక సినిమా టైటిల్ లేదా యూట్యూబర్ వ్యాఖ్యల చుట్టూ ఇంత పెద్ద పొలిటికల్ డ్రామా నడపడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని సగటు ఓటరు సులభంగానే గ్రహిస్తున్నాడు.ఉద్యమ సమయంలో 'ఆంధ్రా పాలకులు ? వలసవాదం' అనే నినాదం ప్రజలను విపరీతంగా కదిలించింది. ఎందుకంటే నాడు అధికారం, నిధులు, నియామకాలు అన్నీ ఇతరుల చేతుల్లో ఉండేవి. కానీ రాష్ట్రం ఏర్పడి పుష్కరం ముగిసిన ఈ తరుణంలో ఇక్కడి సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం అంతా స్వచ్ఛమైన తెలంగాణ బిడ్డలే. తెలంగాణలో జరుగుతున్న తప్పులకు లేదా పాలనా వైఫల్యాలకు ఇక్కడి పాలకులదే పూర్తి బాధ్యత తప్ప.. ప్రతి చిన్న విషయానికి ఆంధ్రా ప్రాంతాన్ని లాగడం ఏ రకంగానూ సమర్థనీయం కాదు.ఒకప్పుడు ఇక్కడ చక్రం తిప్పిన తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఇప్పుడు కనీసం ఉనికిలో లేవు. వైఎస్ షర్మిల పార్టీ కూడా కాంగ్రెస్‌లో విలీనమైపోయింది. అధికారం కోసం పోటీ పడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ.. ఈ మూడు పార్టీల అగ్రనేతలంతా తెలంగాణ వారే. మరి ఇక్కడ శత్రువే లేనప్పుడు, "తెలంగాణ అస్థిత్వం ప్రమాదంలో పడింది.. ఆంధ్రా వాళ్లు దోచుకుంటున్నారు" అనే నినాదాన్ని ఎత్తుకోవడం ముమ్మాటికీ పార్టీల వ్యూహాత్మక తప్పిదమే అవుతుంది.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంటర్ బోర్డు జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడి పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనన్న





హైదరాబాద్ : హైదరాబాద్ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి పాత పద్ధతిన ఫీజు రియాంబర్స్ మెంట్ ను నేరుగా కళాశాలలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ విద్యార్థి జేఏసి చైర్మన్ వేముల రామకృష్ణ, బిసి సంఘం జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ, సురేష్ మరియు తదితరులు హైద్రాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఉన్నత విద్యా మండలిని ముట్టడించడం జరిగింది. అనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి తో మాట్లాడి కౌన్సిలింగ్ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ను ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు.తెలంగాణ సాధించింది పిల్లల చదువు..భవిష్యత్తు కోసమని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు.. అశోక్ నగర్ కి ఒక్క మంత్రి పోయే పరిస్థితి లేదు.. వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడే దమ్ము ఉందా..? అని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలోనే ఫీజు రేయంబర్స్ మెంట్ పథకం తీసుకువచ్చారు.. పేద పిల్లల ఉన్నత చదువు కోసం మేము కొనసాగించామన్నారు.విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకునేందుకు కూడా బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సహాయం అందించామనీ గురుకుల విద్యార్థులకు కూడా ప్రమాణాలతో కూడిన విద్య..నాణ్యమైన విద్య కెసిఆర్ అందించారనీ మననం చేసుకున్నారు ప్రభుత్వం ఫీజు రేయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదు.. చదువు పూర్తి చేసుకున్న వారికీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. ఫీజు కడితేనే ఇస్తామని అంటున్నారు.. ఉద్యోగాలు.. ఉన్నత చదువులకు వెళ్లేందుకు సమస్య వస్తుందన్నారు.ప్రభుత్వం బకాయిలు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ కాలేజీలు అధ్యాపకులు వేతనాలు ఇవ్వడం లేదు.. అధ్యాపకుల కుటుంబాలు కూడా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నయని కాలేజీల మీద బెదిరింపులకు దిగకుండా వారికీ నిధులు ఇస్తామని నచ్చ చెప్పి పాత పద్దతిలోనే ఇంజనీరింగ్ అడ్మిషన్ తీసుకునే విధంగా చూడాలన్నారు.ఇప్పటికే కౌన్సెలింగ్ చివరిదశలో ఉంది.. విద్యార్థులు నుంచి ఫీజు తీసుకోకుండా పాత పద్దతిలో అడ్మిషన్లు తీసుకోవాలని చెప్పండనీ సూచించారు. విద్యార్థులు పోరాటాల వైపు మళ్లితే ఎవరు ఆపలేరు ..ఆత్మ బలిదానాలు చేసుకొని తెలంగాణ తెచ్చుకున్నది విద్యార్థులు..నిరుద్యోగులు ఇబ్బంది పడేందుకు కాదన్నారు.విద్య వ్యవస్థ చిన్నాభిన్నం ఐంది.. ముఖ్యమంత్రి శాఖ అవసరం అయితే వేరే వాళ్లకు ఇవ్వాలి.. వెంటనే సమీక్షా చెసి పరిస్థితులను చక్క దిద్దాలి. ఫీజు రేయంబర్స్ మీద 7 తేదీలోపు అధికార ప్రకటన చేయకుంటే చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని చేపట్టి ..అవసరం అయితే హైదరాబాద్ ను ముట్టడించి ఉద్యమ కార్యాచరణ చేపడతామని అన్నారు.

## బాధ్యతలు ఎన్నున్నా... కార్యకర్తలే తొలి ప్రాధాన్యం

(సమయం ప్రతినిధి) : జాతీయ రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించడంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ ప్రత్యేక గుర్తింపు పొందారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా కార్యకర్తలు ఆహ్వానించే ప్రతి శుభకార్యానికి హాజరై వారి ఆనందాల్లో భాగస్వామ్యం కావడం ఆమె నాయకత్వ శైలికి నిదర్శనంగా నిలుస్తోంది. రాజకీయ జీవితంలో అడుగుపెట్టిన నాటి నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న డి.కె. అరుణకు అదే ఆత్మీయతను కార్యకర్తలు కూడా కనబరుస్తున్నారు. అందుకే ఆమెను కేవలం ప్రజాప్రతినిధిగానే కాకుండా తమ కుటుంబంలోని పెద్దగా భావిస్తూ విశేష అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆత్మీయ బంధానికి శుక్రవారం జరిగిన కార్యక్రమాలే నిదర్శనంగా నిలిచాయి. ముందుగా జోగులాంబ గద్వాల జిల్లా కె.టి.దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో హక్ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఆమె, అనంతరం కర్ణాటకలోని రాయచూరు జిల్లా కేంద్రానికి చేరుకుని చింతలకుంట సాయన్న కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఉమిత్యాల గ్రామానికి వెళ్లి మరో వివాహ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రజలతో మమేకం కావడం, కార్యకర్తల కుటుంబాల సంతోషాల్లో భాగస్వామ్యం కావడం, రాజకీయంగా ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా ఆత్మీయ సంబంధాలను అదే విధంగా కొనసాగించడం డి.కె. అరుణ ప్రజా జీవితానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది.

## కోటకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



(సమయం ప్రతినిధి నారాయణపేట) : నారాయణపేట జిల్లా, కోటకొండ: కోటకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయన పేరును ప్రతిపాదించి ఆమోదించారు. దీంతో ఎన్నికల అధికారి శ్రీనివాసులు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హత కలిగిన చేనేత కార్మికుడికి అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ముడి సరుకుల లభ్యత, మార్కెటింగ్ సౌకర్యాలు, ఉపాధి అవకాశాల పెంపు, కార్మికుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం సంఘ సభ్యులు, చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు శ్రీనివాసులను ఘనంగా సన్మానించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కోటకొండ చేనేత సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## లోకల్ బాడీ ఎలక్షన్స్ గురి...

విజయవాడ : వైసీపీ అధినేత జగన్ పార్టీ నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలతో భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా పార్టీపరంగా కొన్ని దిశానిర్దేశాలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి కూడా వారికి సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభవం తిరిగి తీసుకురావాలన్నదే జగన్ లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే.. ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. ఎవరు అధికారంలో ఉంటే వారే స్థానికంగా విజయం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అసలు పోటీ నుంచే తప్పుకొంది. అయినా.. కొందరు టీడీపీ నాయకులు పోటీ చేశారు. ఇక, ఇప్పుడు వైసీపీ స్థానికంలో అయినా.. గెలుపు గుర్రం ఎక్కి.. విజయం దక్కించుకుని గత ఎన్నికల్లో జరిగిన పరాభవం నుంచి బయట పడేందుకు ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వంపై ఉన్న సానుకూలత వైసీపీకి కలసి వచ్చేలా లేదు. పింఛన్ల పంపిణీ నుంచి గ్రామీణ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి వంటివి వైసీపీకి వ్యతిరేకతను కొనసాగిస్తున్నాయి. నాడు వైసీపీ పనులు చేసి ఉంటే ఇప్పుడు చెప్పుకొనేందుకు అవకాశం ఉండేదని కూటమి నాయకులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఈ ఎఫెక్ట్ ఎక్కువగా పడే ప్రభావం ఉందని అంటున్నారు. దీనికితోడు క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య ఐక్యత కూడా కనిపించడం లేదు. జగన్ రావాలి.. పార్టీని పట్టించుకోవాలని అనే నాయకుల సంఖ్య ఎక్కువగా ఉందే తప్ప.. వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ముందుకు సాగాలన్న లక్ష్యంతో నాయకులు ముందుకు కదలడం లేదు.

## SIRలో వివరాలు సరిగ్గా నమోదు చేయండి

### మాజీ MLA శ్రీమతి ఎస్ స్వర్ణ సుధాకర్ రెడ్డి




దేవరకద్ర : S.I.R. సర్ ప్రోగ్రాం లో భాగంగా ఈరోజు చిన్నచింతకుంట మండల కేంద్రంలో మాజీ శాసన సభ్యురాలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి ఎస్ స్వర్ణసుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్న GPO వనిత రెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్ కుమార్ బిఎల్ఓ మమత బిఎల్ఎ గౌస్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ ఎస్.శేఖర్ బాలకృష్ణ బి ఎల్ ఎ లు ఎస్.అశోక్ , కృష్ణ వేణి, శాంతమ్మ, అనిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్వ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మీరూా శ్రీమతి ఎస్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ....SIR ఫారం రాసే సమయంలో వివరాలు సరిగ్గా తెలుసుకోవాలని...ఓటర్ క్రమసంఖ్య నింపడంలో ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని... ఏ ఒక్కరూ నష్టపోకుండా ... ఏ ఒక్క ఓటు పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని... మీకు అర్థం కానీ విషయాలు పై అధికారులను అడిగి తెలుసుకొని ఫారం పూర్తి చేయాలని BLO,BLA లను కోరారు.

## కొండాపురంలో హక రైతు సేవా కేంద్రంను ప్రారంభించిన ఎంపీ డికె.అరుణమ్మ .....



గద్వాల ::గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండలం కొండా పురం గ్రామంలో హక రైతు సేవా కేంద్రంను మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ ప్రారంభించారు. ముందుగా ఎంపీ డికె.అరుణమ్మని శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూ..రైతులకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేందుకు రైతు సేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హక రైతు సేవా కేంద్రాలను వినియోగించుకొని వ్యవసాయ సేవలను పొందాలని అన్నారు..లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, ఉప సర్పంచ్ బీమ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ, దేవేందర్ రెడ్డి,రఘు గౌడ్, తిమ్మప్ప, సూర్యకాంతరెడ్డి,మంగ్లీ వీరేశ్,హనుమంతు,రంగ రెడ్డి,కొండా పురం గ్రామ నాయకులు తదితరులు హాజరయ్యారు..

## TEDx నోయిడా వేదికపై నేడు ప్రభుత్వ విప్ యెన్నం ప్రసంగం




(సమయం ప్రతినిధి మహబూబ్నగర్): నోయిడాలోని అంతర్జాతీయ వేదిక TEDx ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించనున్నారు. TEDx వేదిక అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రముఖులను ఆహ్వానించి, వారి అనుభవాలు, ఆలోచనలు, సూచనలు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా పంచుకునే స్వతంత్ర వేదికగా ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా నోయిడా TEDx అంతర్జాతీయ వేదికపై, మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపడుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలపై ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించనున్నారు. ప్రతి పాఠశాలకు డిజిటల్ విద్యను అందించడం, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొత్త అవకాశాలను కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అమలు చేస్తున్న "మై విలేజ్ స్కూల్" మరియు QR కోడ్ డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించనున్నారు. సాధారణంగా ఈ వేదికపై మేధావులు (Intellectuals), అవార్డు గ్రహీతలు వంటి ప్రముఖులను మాత్రమే ఆహ్వానిస్తారు. రాజకీయ నాయకులకు ఆహ్వానం లభించడం చాలా అరుదైన విషయం. ఇప్పటివరకు కొద్దిమంది మాత్రమే ఇలాంటి అంతర్జాతీయ వేదికపై ప్రసంగించే అవకాశం పొందారు. ఇలాంటి అరుదైన అవకాశం మన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి రావడం గర్వకారణమని నగర మేధావులు అభిప్రాయపడ్డారు.

## కమలం వైపు నేతల చూపు

నెల్లూరు : ఏపీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల్లోని కీలక నాయకులు కొందరు బీజేపీ వైపు చూస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. వీరిలో అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా , ఎంపీలుగా ఉన్న ఒకరిద్దరు నాయకుల పేర్లు కూడా తరచుగా వినిపిస్తున్నాయి. 'ఏమో.. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో.. తప్పేముంది. ఈ పార్టీ కాకపోతే.. మరొకటి. నాకు సత్తా ఉంది. ఆ పార్టీకి చేర్చుకునేందుకు అవకాశం ఉంది.' అని క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఓ కీలక నాయకుడు ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించారు. ఇక, ఎంపీల విషయంలోనూ ఇదే తరహా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి కోస్తా జిల్లాల్లోని ఓ ఎంపీ గత ఎన్నికలకు ముందు చివరి నిమిషంలో టీడీపీ బీ ఫాం దక్కించుకున్నారు. కానీ, ఆయన పార్టీపరంగా కంటే.. జాతీయస్థాయి నేతలతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



అమరచింత : మండలంలోని పాము రెడ్డి పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక మండల పాఠశాలను సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది స్కూల్లో మొత్తం విద్యార్థులు 42 మంది చదువుకుంటున్నారు ఫస్ట్ క్లాస్ నుండి 5వ తరగతి వరకు చదువుతున్నారు అక్కడ విద్యార్థులకు ఒక టీచర్ పోస్టు ఖాళీగా ఉంది వెంటనే భర్తీ చేయాలి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం పథకం కి సంబంధించిన మెనూ పెంచాలి ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు కల్పించాలని ఫర్నిచర్ గదులకు డోర్స్ వెంటిలేటర్స్ మరియు ఫ్యాన్స్ ఉండాలి మంచినీటి సమస్య ఉంది అధికారులు ప్రభుత్వ స్కూల్ ల పైన దృష్టి పెట్టి పేద విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కాకుండా ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు మరియు ఐదవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు పెంచాలని కోరారు ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి స్కూల్స్ మూతపడకుండా విధిగా గ్రామాలలో ప్రజలకు చైతన్యం తీసుకొచ్చి విద్యావ్యవస్థను కాపాడి ప్రభుత్వ స్కూల్స్ మూతపడకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శంకర్ గ్రామ కార్యదర్శి మోహన్ రాజు వెంకటేష్ అశోక్ నాగరాజు తదితరులున్నారు.

# 20 లక్షల వ్యయంతో OP బ్లాక్ బిల్లింగ్ నిర్మాణానికికు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే..

**గద్వాల :** గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 20 లక్షల వ్యయంతో ఞా బిల్లింగ్ నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. 20 లక్షల వ్యయంతో OP బ్లాక్ బిల్లింగ్ నిర్మాణానికి ఎమ్మెల్యే గారు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యేకి డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు అనంతరం ఆసుపత్రి ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ... గట్టు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యము చికిత్సను అందించాలని సూచించారు. త్వరగా బిల్లింగ్ నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు మోహన్ గౌడ్, హనుమంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి సంతోష్, కృష్ణ, గోవిందు, రంగన్న, ప్రాణేష్, నవీన్ చారి వైద్యులు వైద్య సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలేనరసింహారెడ్డి



**దేవరకొండ: చందం పేట. జూలై 3 (సమయం ప్రతినిధి):** నేడు చందంపేట మండలంలోని ఉస్మాన్ కుంట గ్రామంలో ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీసభ్యులు పి ఎ సిఎస్ చైర్మన్ ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ. దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖాసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా ఆలయం నిర్మాణంలో ఉన్నప్పుడు గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో త్రాగునీరు కొరకు బోరు వేయించడం జరిగింది.. బోరు వేయించి అదే విధంగా మా గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తున్న నరసింహారెడ్డి గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, తిరుపతి రెడ్డి, సత్తిరెడ్డి, బీమా నాయక్, రమేశ్, హథీరాం, పూజారి దసురు, మేగ్య నాయక్, వెంకులు, శేఖర్, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాంపల్లి నుంచి జోరుగా కెనాల్ మట్టి తరలింపు




**(సమయం ప్రతినిధి గద్వాల :)** ధరూర్ మండలం జాంపల్లి గ్రామ శివారులో గల ర్యాలంపాడు రిజర్వాయర్ గ్రావిటి కాలువ కోసం తీసిన మట్టిని కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. గుట్టలు గుట్టలుగా పోసినప్పటికీ మట్టిని మొత్తం తరలించుకుపోతున్నారు. కొందరు టిప్పర్ ల ద్వారా పట్టపగలే తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.మట్టి తరలింపును అడ్డుకోవలసిన అధికారుల తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టపగలే జాంపల్లి నుంచి గద్వాలకు మట్టిని తరలిస్తున్న పోలీస్ రెవెన్యూ మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

## పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రవేట్ స్కూల్ బస్సులు







దేవరకొండ: జూలై 3 (సమయం ప్రతినిధి): దేవరకొండ రోడ్, సిద్ధార్థ కాలనీలోని ఒ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల భద్రతను గాలికొదిలేసిందా?

**స్కూల్ బస్సును చూస్తే ఒళ్లు గగుర్పొడవాల్సిందే..!**

ఫిట్నెస్ లేని, శిథిలావస్థలో ఉన్న డొక్కు స్కూల్ బస్సులో చిన్నారులను ప్రతిరోజూ గుక్కి రవాణా... బస్సు పరిస్థితి చూస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయాందోళనలు తల్లిదండ్రులు... దాదాపు ఏడాది నుంచి ఇదే బస్సు నడుస్తోంది..ఎప్పుడూ నాలుగు రోజుల్లో కొత్త బస్సు వస్తుందని పిల్లలు చెబుతున్నారు... బస్సు డ్రైవర్‌ను ప్రశ్నించగా, "తాత్కాలికంగా నాలుగు రోజుల కోసమే ఈ బస్సు నడుపుతున్నాం... కొత్త బస్సు వస్తుంది అని సమాధానం ఇస్తున్నాడు... బస్సుకు చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉందా? రవాణా శాఖ అధికారులు ఎప్పుడైనా తనిఖీలు చేశారా? పిల్లల ప్రాణాల కంటే యాజమాన్యానికి లాభాలే ముఖ్యమా? ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు? ప్రైవేట్ పాఠశాలలపై నిఘా పెట్టాల్సిన అధికారులు నిద్రపోతున్నారా? చిన్నారుల ప్రాణాలతో చెలగాటం జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదు? వెంటనే రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు... ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు కాదు... ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్. చేస్తున్నారు.

## విద్యార్థికి తీవ్ర గాయాలు..

**హెచ్‌ఎం కృష్ణవేణిని వెంటనే సస్పెండ్ చేయాలి : కుటుంబ సభ్యులు, స్థానికుల డిమాండ్.**



అమరచింత : వనపర్తి జిల్లా.. అమరచింతలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాల భవనం స్లాబ్ భాగం విద్యార్థిపై పడటంతో కాలు విరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై హెచ్‌ఎం కృష్ణవేణిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిపై స్లాబ్ భాగం పడటంతో కాలు విరిగింది చికిత్స కోసం దాదాపు రూ. రెండు లక్షల 50 వేలు ఖర్చు చేశామని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా బాలుడిని ఇంటికే తీసుకొచ్చామని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి హెచ్‌ఎం కృష్ణవేణి నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ, ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తరగతి గదుల నిర్మాణానికి మంజూరైన రూ.10 లక్షలతో పనులు చేపట్టలేదని స్థానికులు కూడా ఆరోపిస్తున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.



**మహబూబాబాద్, జూలై 3:** మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. నవీన్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన తదుపరి ఆదేశాలు వెలువడే వరకు మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

## టూ వీలర్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి :** ప్రపంచ ప్రఖ్యాతగాంచిన జర్మనీకి చెందిన గట్లిబ్ డైమ్లర్ ద్విచక్ర సృష్టికర్త సేవలు గణనీయమని జిల్లా కేంద్రంలో గట్లిబ్ డైమ్లర్ చిత్రపటానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి అనంతరం తెలంగాణ టూ విల్లర్స్, మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టు వీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొల్లమోని కరుణాకర్, అంతటి శివశంకర్ మాట్లాడుతూ 1885లో జర్మనీకి చెందిన ద్విచక్ర సృష్టికర్త గట్లిబ్ డైమ్లర్ అనే వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ మరియు పారిశ్రామికవేత,ఇంటర్నల్ కాంబినేషన్ ఇంజన్ తో నడిచే మోటార్ సైకిల్ ను మరియు కర్ల తయారీ రంగంలో ప్రపంచానికే పరిచయం చేసిన అగ్రగామిగా ఆయన జీవితం మరియు ఆవిష్కరణల అనేకం ఉన్నాయి అన్నారు. చేసిన సాహసం విజ్ఞానానికి వేగుచుక్కగా నేటికీ చెక్కుచెదరని అభిమానం ప్రజల్లో ఉన్నదని కొనియాడారు. నేటికీ సాధారణ వ్యక్తి నుండి గొప్ప గొప్ప వ్యక్తులు కూడా ద్విచక్ర వాహనాలను వినియోగించడమే కాకుండా వారి నిత్య అవసరాలను, గమ్యస్థానాలకు చేరే దిశగా ద్విచక్ర వాహనం వినియోగిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూవీలర్ మెకానిక్ అండ్ హెల్పర్స్ ద్విచక్ర వాహనాల మెకానిక్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇచ్చే లేబర్ కార్డులను ద్విచక్ర కాని హెల్పర్స్ కూడా వర్తించే విధంగా లేబర్ కార్డులు అందించాలని తద్వారా మెకానిక్ వారి వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా ప్రభుత్వం అండదండగా నిలుస్తుంది అని వారు కోరారు. నాగర్కర్నూల్ జిల్లాలో టు విలర్స్ మెకానిక్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు సుమారుగా 1500 మందికి పైగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు అని అన్నారు. జెండావిష్కరణ అనంతరం జై మెకానిక్! జై జై మెకానిక్! మెకానిక్ ల ఐక్యత వర్ధిల్లాలి!!!, మెకానిక్ సభ్యుల స్వేచ్ఛ వర్ధిల్లాలి!! అని నినాదాలు చేసి ఐక్యంగా సమిష్టిగా నిరంతరం కార్మికులందరూ ఒక కుటుంబ సభ్యులుగా మెలగాలని సభ్యులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సలహాదారుడు చిన్న మెకానిక్, సభ్యులు పాషా, కాజా పాషా, అశోక్, అంజి, బర్కత్, కృష్ణ, రమేష్, మధు, వెంకట్, బషీర్, అంజి తోపాటు సుమారుగా 100 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.










# కేజీబీవీ బాలికలు నీట్, ఎంసెట్‌లో రాణించాలి: ఆర్జేడీ సోమిరెడ్డి

**మహబూబ్‌నగర్, జూలై 3 (సమయం ప్రతినిధి):** గ్రామీణ, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లుగా ఎదగాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్వీఎస్ ఆసుపత్రి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా సుమారు రూ.1 లక్ష విలువైన గీజర్లు, రోటీ మేకింగ్ మిషన్, స్టీల్ కుక్కర్, కూల్ వాటర్ బాటిళ్లను కేజీబీవీకి అందజేశారు. ఈ పరికరాలను ఆర్జేడీ సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి, జీసీడీవో అస్త్రఖాద్రి కలిసి కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు అందించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, పోష కాహారం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్య, పోటీ పరీక్షల కు ప్రత్యేక శిక్షణ వంటి అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోం దన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధిం చాలని సూచించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలకు సహకరిస్తున్న ఎస్వీఎస్ సంస్థ సేవలను ఆర్జేడీ అభినందిస్తూ, ఇతర సంస్థలు కూడా ప్రభుత్వ పాఠశాలలకు తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలనను అలవర్చుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్వీఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




# ఐదవ శక్తిపీఠం అల్లంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ.డికె. అరుణమ్మ



**అలంపూర్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో అల్లంపూర్ ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె.అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా డికె.అరుణమ్మకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని దర్శించుకున్నా డికె.అరుణమ్మ గారికి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డికె. అరుణమ్మ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులపై ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, అల్లంపూర్ పోటీ చేసిన అభ్యర్థి రాజగోపాల్, బిజెపి నాయకులు కృష్ణం రాజు ,నాగేశ్వర్ రెడ్డి,రఘు గౌడ్, శరత్ ,నాగ మల్లయ్య, తదితరులు హాజరయ్యారు.

# గద్వాల సమీపంలోనే జిల్లా కోర్టు నిర్మించాలి: ఎంపీ డి.కె. అరుణ

**గద్వాల, (సమయం ప్రతినిధి):** జిల్లా కోర్టు నిర్మాణాన్ని అనంతపురం గుట్ట వద్ద కాకుండా గద్వాల పట్టణానికి సమీపంలో ఏర్పాటు చేయాలని గద్వాల న్యాయవాదుల సంఘం మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణను మరోసారి కోరింది. శుక్రవారం సంఘం అధ్యక్షుడు జి. సుధాకర్ నాయకత్వంలో బార్ అసోసియేషన్ సభ్యులు గద్వాలలోని ఎంపీ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డి.కె. అరుణ మాట్లాడుతూ, విస్తృత ప్రజాభిప్రాయం మేరకే అనంతపురం గుట్ట వద్ద జిల్లా కోర్టు నిర్మాణాన్ని తాను సమర్థించడం లేదని స్పష్టం చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, వ్యాజ్యదారులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణానికి సమీపంలోనే జిల్లా కోర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ అంశంలో తన వంతు సహకారం అందిస్తానని న్యాయవాదుల సంఘానికి ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు స్థల ఎంపికపై తమ అభిప్రాయాలను ఆమెకు వివరించారు.



# నాణ్యమైన వైద్యం అందించాలి

## -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ: జూలై 3 (సమయం ప్రతినిధి) :** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరక్ష తల్లి-పిల్లల ఆసుపత్రిని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. వైద్య సేవల్లో మానవత్వం, బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందేలా కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి చెందుతూ ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం ప్రధానోపాధ్యాయులు నర్సయ్య: డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్



మహబూబాబాద్, (సమయం ప్రతినిధి): క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావానికి ప్రధానోపాధ్యాయులు పొడుగు నర్సయ్య నిదర్శనమని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నర్సయ్య పదవీ విరమణ అభినందన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తన ఉద్యోగ జీవితమంతా నర్సయ్య అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహించి సహచరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో అదే స్ఫూర్తితో కొనసాగాలని ఆకాంక్షించారు. ఉద్యోగ సహచరులు, ప్రజలతో ఆయన ఏర్పరచుకున్న ఆత్మీయ అనుబంధం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో జీవించాలని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు అధ్యక్షత వహించగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొని నర్సయ్యను ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు.

# మన ఓటు....మన బాధ్యత. ఓటు పరిరక్షణలో బి.ఎల్. ఏలు కీలకంగా వ్యవహరించాలి.



వనపర్తి : SIR సర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామం గుంత తాండ కీర్య తండా మండల పార్టీ అధ్యక్షుడు కె మాణిక్యం పర్యవేక్షించి బి.ఎల్.ఓ బి.ఎల్.ఏ ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఓటు కాపాడుకునే బాధ్యత మనది అని ప్రతి ఓటర్ కు బి.ఆర్.ఎస్ పార్టీ బి.ఎల్.ఏలు ప్రత్యక్షంగా కలసి సమాచారం ఇచ్చి సర్ ప్రక్రియలో పాల్గొనే విధంగా అప్రమత్తం చేయాలని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసి బాధ్యులను అప్రమత్తం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ అన్నివిధాలుగా ఓటర్ జాబితా సవరణకు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అద్యకులు రఘు వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ధర్మ నాయక్,అప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ పద్మా విష్ణు యాదవ్, గుంత తాండ సర్పంచ్ శంకర్ నాయక్, కీర్యాతండా సర్పంచ్ కిష్ట నాయక్ తదీతరులు ఉన్నారు.

# సొంత రాష్ట్రంలోనే పట్టు కోల్పయిన సంతోష్

బెంగళూరు : భారతీయ జనతా పార్టీ లో అత్యంత శక్తివంతమైన జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి నుండి బీఎల్ సంతోష్ ను తప్పించి, తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు పంపాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్ణయించారని ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత చక్రం తిప్పిన సంతోష్, ఇటీవల కాలంలో మోదీ-షాల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే టాక్ బలంగా వినిపిస్తోంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉర్కొండపేట దేవస్థాన పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి






నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి : ముఖ్యమంత్రి భద్రతా బృందంతో కలిసి ఏఎస్ఎల్ నిర్వహణ ట్రాఫిక్, భద్రత, పార్కింగ్, వైద్య సేవలపై సమగ్ర సమీక్ష, అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఉర్కొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్, ఆలయ ప్రాంగణం, ముఖ్యమంత్రి సభా వేదిక, ప్రజల రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, కాన్వాయ్ ప్రయాణ మార్గం, భద్రతా పాయింట్లను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రతా విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని శాఖల వారీగా సమీక్షించారు. ముఖ్యమంత్రి ప్రయాణ మార్గం నుంచి కార్యక్రమం ముగిసే వరకు అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాల మోహరింపు, అగ్నిమాపక సన్నద్ధత, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, కమ్యూనికేషన్ వ్యవస్థ, ప్రజా రద్దీ నియంత్రణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,.... ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి శాఖకు బాధ్యతలు అప్పగించామని, భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేదని, ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, చిన్నచిన్న అంశాలను కూడా విస్మరించకుండా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ..., ముఖ్యమంత్రి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాన్వాయ్ ప్రయాణించే మార్గమంతా పటిష్ట భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేం దుకు ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగం తరఫున అదనపు ఎస్పీ చి. వాసుదేవ రెడ్డి, డీఎస్పీలు ఎ. శ్రీధర్ రెడ్డి, డి. కృష్ణ ఏఎస్ఎల్‌లో పాల్గొని స్థానిక యంత్రాంగంతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రణాళికను అమలు చేసే విధానంపై సంబంధి త అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అరుణా రెడ్డి, దేవ సహాయం, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, రోడ్లు–భవనాలు, ఆర్ అండ్ బీ, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, ఆలయ ఈవోతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లుకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి సతీమణి



అమరచింత : అమరచింత మండలం నాగల్ కడుమూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేదల సొంతింటి కల ను నెరవేర్చినందుకు కళ్యాణ్ రామ్ W/o సహస్ర, పోతుల వెంకటన్న w/o కుమారి, కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ శివ. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జగన్ రెడ్డి. కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి సాధ్యం**

ఇందిరమ్మ ఇల్లుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులులి డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు అర్హులైన లగ్దారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగల్ కడుమూరు గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ శివ. అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి .లిఅమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామ్ కుమార్ . కమలాకర్ గౌడ్ ఎస్టీ సెల్ మండలలిఅధ్యక్షుడు హనుమంతు నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి. నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి. అమరచింత మండల నాయకులు జింక రవి యాదవ్. శ్రీరామ్ నరేష్ యాదవ్. వీరేష్ గౌడ్. నాగల్ కడుమూరు 10వ వార్డ్ మెంబర్ దామోదరలి. సురేందర్ రెడ్డి . నాగేష్ . నాగల్ కడుమూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి నుండి మహబూబ్ నగర్ వరకు బస్సు సర్వీసు ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే



దేవరకద్ర : మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలో పోల్కంపల్లి టు మహబూబ్ నగర్ బస్సు సర్వీస్ ను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించి, అనంతరం గ్రామస్తులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (GMR) బస్సులో ప్రయాణించారు. తదనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత 20, 25 క్రిందట పోల్కంపల్లి గ్రామానికి బస్సు సర్వీస్ నడిచేదని, కాలక్రమేనా బస్సు సర్వీసు రద్దవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ఎమ్మెల్యే చుట్టూ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాళ్ళు అరిగేలా తిరిగిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు, కానీ తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్రామానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేసి, గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చమని ఎమ్మెల్యే జియంఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు తప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.

## టూ టైర్ సిటీస్ లో విల్లా కల్చర్

కాకినాడ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ పరిసర ప్రాంతాలతో పాటు కాకినాడ అచ్యుతాపురం ఎకనామిక్ జోన్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంబడి రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పారిశ్రామిక విస్తరణ, మౌలిక వసతుల కల్పన వేగవంతం కావడంతో ఈ కారిడార్‌లోని ల్యాండ్ మార్కెట్ వైపు మదుపరులు భారీగా ఆకర్షితులవుతున్నట్లు ఈ వారం పత్రికల బిజినెస్ పేజీలు ప్రత్యేక విశ్లేషణాత్మక కథనాలను ప్రచురించాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఇంతలా పుంజుకోవడానికి ప్రధాన బలం గోదావరి జిల్లాల్లోని సంపన్న వర్గాల నుంచి వస్తున్న పెట్టుబడులేనని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో అత్యంత లాభదాయకంగా సాగుతున్న ఆక్వా రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక పారిశ్రామికవేత్తలు తమకు వస్తున్న లాభాలను సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ మార్గంగా భావించి భూములపై పెడుతున్నారు.

## అత్యంత ఘనంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు



**దేవరకొండ: జూలై 3 (సమయం ప్రతినిధి) :** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బాలు నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో పాటు వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారికి, కుమారుడు దేవరన్ నాయక్‌లి పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన "నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత గారు, దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో, హర్షాతిరేకాల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.

## పద్మ పురస్కాలకు అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్ల ఆహ్వానం: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల :భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం వేసే పద్మ అవార్డులు- 2027 ( పద్మ విభూషణ్,పద్మ భూషణ్,పద్మ శ్రీ) అర్హులైన వారి నుండి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి,సమాజానికి విశిష్ట సేవలు అందించిన అసాధారణ ప్రతిభావంతులను పద్మ అవార్డులకు సిఫారసు చేయాలని భారత ప్రభుత్వం కోరుతున్నట్లు తెలిపారు. గుర్తింపు పొందని ప్రతిభావంతులు,గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వారు, మహిళా సాధికారత, బాలల సంక్షేమం,సామాజిక సేవ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా కళలు,సాహిత్యం,విద్య,క్రీడలు,వైద్యం, సామాజిక సేవ,సైన్స్, ఇంజినీరింగ్,పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్,వాణిజ్యం,పరిశ్రమలు మొదలైన రంగాల్లో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. 2027 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. నామినేషన్లను 15 జూలై,2026 లోగా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో,పూర్తి వివరాలతో పాటు విశిష్ట సేవలు,సామాజిక సేవలు వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https://awards.gov.in పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని,అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్‌సైట్: https://padmaawards.gov.in లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన వ్యక్తులు లేదా వారి పేర్లను సిఫారసు చేయదలచిన వారు,పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను 2026 జూలై 15లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

## మావిగన్ అయితే... విశాఖ సంగతేంటీ

విశాఖపట్టణం : విశాఖ మన రాజధాని అని వైసీపీ అధినేత జగన్ గతంలో చెప్పారు. తాను 2024లో మరోసారి గెలిస్తే విశాఖ నుంచే ప్రమాణం చేస్తాను అని కూడా చెప్పారు. విశాఖలో అన్నీ ఉన్నాయి అది సహజసిద్ధమైన రాజధాని అని వైసీపీ నేతలు పలు మార్లు చెప్పుకొచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో చేదు ఫలితాలు దక్కిన తరువాత కానీ వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని అంటున్నారు. అందుకే కొన్నాళ్ళ పాటు సైలెంట్ గా ఉండి ఇపుడు దాదాపుగా టీడీపీ రూట్లోనే వెళ్తున్నారు అని అంటున్నారు. టీడీపీ కూడా అమరావతి రాజధాని అన్నది. విజయవాడ గుంటూరులకు దూరంగా కొత్త నగరం నిర్మించే పనిలో టీడీపీ ఉంది. అయితే వైసీపీ మాత్రం రెడీ మేడ్ గా మావిగన్ అని అంటోంది. అంటే విశాఖకు బదులుగా మావిగన్ తెచ్చినా రెడీ మేడ్ సిటీ విషయంలో మాత్రం వైసీపీ పక్కకు జరగలేదు అన్నది స్పష్టం అవుతోంది. ఇక విశాఖ రాజధాని అన్నారు. బీచ్ రోడ్డులో రుషికొండ మీద టూరిజం రిసార్ట్స్ ని తొలగించి అక్కడ సీఎం క్యాంప్ ఆఫీసు అని నివాసం అని దాని పేరుతో భారీ భవనాలు కట్టారు. నాలుగు వందల కోట్ల రూపాయలు దాని కోసం ఖర్చు చేశారు. విశాఖలో సముద్రం ఉంది, రైల్ రోడ్డు ఎయిర్ కనెక్టివిటీ ఉందని కూడా చెప్పారు. ఉత్తరాంధ్రా వెనకబాటుతనం అంతా పోయేలా విశాఖ క్యాపిటల్ ద్వారా అభివృద్ధి సాగుతుందని కూడా ప్రకటించారు. కానీ ఇపుడు విశాఖను వెనక్కి తీసుకున్నారు. ఆశ పెట్టి తగ్గిపోయారు అని అంటున్నారు. మరి దీని మీద ఉత్తరాంధ్రా వైసీపీ నేతల రియాక్షన్ ఎలా ఉంటుంది అన్నది కూడా చర్చకు వస్తోంది. ఇక విశాఖ రాజధాని అన్నపుడు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వంటి వారు గట్టిగా సమర్ధించారు. మా ప్రాంతం బాగు పడవద్దా అని కూడా ప్రశ్నించారు. మాకు రాజధాని వస్తూంటే టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు అని కూడా విమర్శించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అలాగే బొత్స సత్యనారాయణ వంటి వారు కూడా విశాఖ రాజధానికి జై కొట్టారు. మరి ఇపుడు వైసీపీ అయితే మావిగన్ అని తన రూట్ మార్చి ప్లేట్ తిప్పేసింది. దాంతో ఈ మాజీ మంత్రులు ఇంకా వైసీపీలోని కీలక నేతలు సీనియర్ నేతలు ఏమంటారు అని ప్రశ్నలు వస్తున్నాయి. అలాగే విశాఖ రాజధాని అని వైసీపీ నేతలు ఎంత గట్టిగా చెప్పినా మరెంత ఆర్భాటం చేసినా జనాల మద్దతు అయితే ఏ కోశానా లేదని తేలిపోయింది. విశాఖ రాజధాని అన్న తరువాతనే 2023లో ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే ప్రజలు యువత ఉద్యోగులు విద్యావంతులు అంతా కలసి టీడీపీకే ఓటేశారు. ఆ తరువాత 2024లో విశాఖ జిల్లా మొత్తం ఒక్క సీటూ వైసీపీకి లేకుండా చేశారు. ఇంతే కాదు గత అయిదేళ్లలో వైసీపీ విశాఖ రాజధాని అని ఎంతగా చెప్పినా జనాల నుంచి పాజిటివ్ రియాక్షన్ అయితే పెద్దగా రాలేదని గుర్తు చేస్తున్నారు. అందుకే వైసీపీ కూడా తన నిర్ణయం మార్చేసుకుంది అని అంటున్నారు. అయితే చెప్పుకోవడానికి ఈ రీజన్ బాగుంది కానె విశాఖ సహా ఉత్తరాంధ్రా అభివృద్ధి మీద వైసీపీ చిత్తశుద్ధి ఇంతేనా అన్న చర్చ కూడా మరో వైపు సాగుతోంది. మరి వైసీపీ ఏ విధంగా దీని మీద జనాలకు చెప్పుకుంటుందో చూడాల్సి ఉంది.

# భూ సర్వే ప్రక్రియలో రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





(సమయం ప్రతినిధి మంచిర్యాల జిల్లా) : ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల లో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ప్రస్తుతం మోకాలో వినియోగిస్తున్న రోడ్డు (దారిని) సైతం మ్యాపింగ్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ, విద్య బోధన తీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులను అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో సరి చూసి దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు-2 భూ బాధిత రైతులకు ఊరట



**ఎకరానికి రూ.40 లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో ఒక ప్లాటు**
**రైతుల తరపున ప్రభుత్వంతో మూడు గంటలపాటు చర్చలు జరిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్, జూలై 3 (సమయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు-2 నిర్మాణంలో భూములు కోల్పోతున్న షాద్‌నగర్ నియోజకవర్గ రైతులకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకున్నారు. భూ బాధిత రైతులకు ఎకరానికి రూ.40 లక్షల నష్టపరిహారంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో ఒక ప్లాటు కేటాయించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంగీకారం కుదిరింది. చుక్కమెట్టు, ముటుపూరు, ఉమ్మెంతాల, లాలాపేట, తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాల మీదుగా రహదారి నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ తీసుకుని రైతుల తరపున అధికారులతో సుమారు మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, షాద్‌నగర్ ఆర్డీఓ సరిత సమక్షంలో జరిగిన సమావేశంలో రైతుల అభిప్రాయాలు, ప్రభుత్వ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని నష్టపరిహారం అంశంపై కీలక నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయంతో భూములు కోల్పోతున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంతో చర్చలు జరిపి మెరుగైన నష్టపరిహారం సాధించిపెట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, షాద్‌నగర్ ఆర్డీఓ సరిత, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్‌రెడ్డి, కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొవ్వూరి పురుషోత్తం రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: సి.హెచ్. శ్రీనివాసులు

మహబూబాబాద్, జూలై 3 (సమయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి–భూముల రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా భూకొలతల సర్వే ః ల్యాండ్ రికార్డుల సహాయ సంచాలకులు సి.హెచ్. శ్రీనివాసులు తెలిపారు.

శుక్రవారం జిల్లాలోని పలు మండలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రీ సర్వేపై గ్రామసభలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లాలోని 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

రీ సర్వే ద్వారా ప్రతి భూమికి ప్రత్యేక సర్వే నంబర్ కేటాయించి, ల్యాండ్ పార్సెల్ మ్యాప్ రూపొందించి, భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. గత సర్వేల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశంతో పాటు వివాదరహిత భూ హక్కులు కల్పించి ప్రతి భూమికి భూధార్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

సర్వే నిర్వహించే రోజుల్లో రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, చెరువులు, కాల్వలు, రహదారులు, ఇతర ప్రజా అవసరాల భూములను కూడా కచ్చితంగా గుర్తించి నమోదు



చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన భూ హక్కులు కల్పించడమే రీ సర్వే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, దీనికి ప్రజల సహకారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రివెంజ్ పాలిట్రిక్స్...

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న పరిపాలనాపరమైన బదిలీల నిర్ణయాలపైనా రాజకీయం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సతీమణి, సీనియర్ ప్రభుత్వ అధికారిణి లక్ష్మీబాయిని ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ పోస్టు నుండి సహకార శాఖ పరిధిలోని హౌసింగ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ నేరుగా ముఖ్యమంత్రి చేయించారని? కనీసం వాహన సౌకర్యం కూడా లేకుండా చేయాలనే కుట్రతోనే అప్రాధాన్య పోస్టుకు పంపారంటూ విమర్శలు ప్రారంభఇంచారు. ఇప్పటికే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిగత సిబ్బందితో పాటు కారు సౌకర్యాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవడంపై ఆయన హైకోర్టును ఆశ్రయించి పాక్షిక ఉపశమనం పొందారు. అక్కడ రిలీఫ్ దక్కడంతో తట్టుకోలేకే, ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా భార్యను టార్గెట్ చేసిందని, రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆర్ఎస్పీ అంటున్నారు. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భార్య అయినంత మాత్రాన ఆమెకు ఎప్పుడూ లూప్‌లైన్ కాకుండా కేవలం ప్రాధాన్యత కలిగిన పోస్టులనే కేటాయించాలా అనే ప్రశ్న ఇతరుల నుంచి వస్తోంది. ఒక ప్రభుత్వ అధికారిగా నియమితులైనప్పుడు ఏ శాఖలోనైనా, ఏ బాధ్యతలనైనా నిర్వహించాల్సి ఉంటుంది. ఆమె భర్త బీఆర్ఎస్‌లో ఉన్నారని చెప్పి, గతంలో అనుభవించిన అన్ని లగ్జరీలు, వాహన సౌకర్యాలు ఎప్పటికీ అలాగే ఉండాలని కోరుకోవడం.. బదిలీ చేస్తేనే భయపడి వేధించినట్లు కలరింగ్ ఇవ్వడం విడ్డూరంగా ఉందనే కామెంట్లు వస్తున్నాయి. లక్ష్మీబాయిని ఉద్యోగం నుంచి తొలగించలేదు కదా, కేవలం ఒక విభాగం నుండి మరో విభాగానికి బదిలీ చేసిన దానికి ప్రభుత్వం భయపడిపోయింది అంటూ సింపతీ నరేటివ్స్ బిల్డ్ చేయడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విధమైన మైండ్ గేమ్స్ , కక్షసాధింపు కార్డ్ ప్లే చేయడం ద్వారా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ఏం సాధిస్తారో కానీ.. పరిపాలనలో బదిలీలు అనేవి ప్రభుత్వాల విచక్షణాధికారాలనే ప్రాథమిక నిజాన్ని వారు ముందుగా తెలుసుకోవాలని పెదవి విరుస్తున్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బదిలీలు చేస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. కానీ.. తాము అన్నింటికీ తెగించిన తర్వాతే రాజకీయాల్లోకి అడుగు పెట్టామని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయంగా తమను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే మొదట తన సెక్యూరిటీని తగ్గించారని.. ఇప్పుడు తన భార్యను ట్రాన్స్‌ఫర్ చేశారని విమర్శించారు. తనకు భద్రతను తగ్గించడంపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ తనకు పాక్షికంగా ఉపశమనం లభించిందని గుర్తు చేశారు. హైకోర్టులో తనకు రిలీఫ్ రావడంతో దాన్ని జీర్ణించుకోలేక.. రేవంత్ రెడ్డి సర్కార్.. తన సతీమణిని అన్యాయంగా టార్గెట్ చేసుకున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తన భార్యకు అసలే సంబంధం లేని వేరే డిపార్ట్‌మెంట్‌కు ఆమెను ట్రాన్స్‌ఫర్ చేశారని మండిపడ్డారు. బెదిరింపులు, కక్షసాధింపు చర్యలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని.. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. విపక్షంలో ఉన్నప్పుడు ప్రతీ చిన్న అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్‌ను కూడా రాజకీయ కోణంలోనే చూస్తూ, హిట్లర్ పాలన అంటూ పెద్ద పెద్ద పదాలతో బురదజల్లడం చూస్తుంటే.. ప్రభుత్వ పనితీరుపై అవగాహన లేమితో పాటు కేవలం పొలిటికల్ మైలేజ్ కోసమే ఈ రకమైన రచ్చ చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి.

# టీచర్లకు బ్రేక్ ఫాస్ట్...లంచ్

హైదరాబాద్ : తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి కూడా బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు మాత్రమే ఈ టిఫిన్స్, లంచ్ ఉచితంగా అందిస్తుండగా.. ఇక నుంచి టీచర్లు, లెక్చరర్లకు కూడా అందించనున్నారు. సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయానికి తాజాగా మంత్రివర్గం కూడా ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు.. ఆకలితో అలమటించకుండా ఉండేందుకు గత ప్రభుత్వాలు.. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా తీసుకువచ్చింది. అంతేకాకుండా ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ బ్రేక్‌ఫాస్ట్, మిడ్ డే మీల్స్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాలేజీల్లో చదివే విద్యార్థులకు రెండు పూటలా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయానికి తెరతీసింది. ఇక నుంచి విద్యార్థులకు మాత్రమే కాకుండా స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో పిల్లలకు చదువు చెప్పే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా ఈ మధ్యాహ్న భోజన పథకంతోపాటు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న తెలంగాణ తొలి ఈ-కేబినెట్ భేటీలో విద్యా రంగానికి సంబంధించి ఈ చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఈ నిర్ణయంతో ఇప్పటినుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు.. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బంది అందరికీ ఫ్రీగా ఉదయం అల్పాహారం.. మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ఇప్పటివరకు గవర్నమెంట్ స్కూళ్లలో కేవలం విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకం.. కొన్నిచోట్ల సీఎం అల్పాహార పథకం అమలు అవుతుండగా.. దాన్ని ఉపాధ్యాయులకు కూడా విస్తరించనున్నారు. తెలంగాణ కేబినెట్ తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యాసంస్థల్లో టీచర్లు, లెక్చరర్లు మరికొంత ఎక్కువ సమయం గడపడానికి.. విద్యార్థులకు మరింత అందుబాటులో ఉండేందుకు వీలు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ మేనేజ్మెంట్‌లోకి 'మేఘా' గ్రూప్

హైదరాబాద్ : మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ , అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం అనలాగ్ సంస్థతో కలిసి సాంకేతిక రంగంలోకి సంచలన ఎంట్రీ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం.. ఈ రెండు సంస్థలు కలిపి 50:50 భాగస్వామ్యంతో ఒక సరికొత్త జాయింట్ వెంచర్ ను ఏర్పాటు చేశాయి. భారతదేశంలోనే మొదటిసారిగా 'ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను తీసుకురావడానికి రాబోయే 3 నుండి 5 ఏళ్లలో దాదాపు రూ.2,500 కోట్ల నుండి రూ.4,000 కోట్లు భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు మేఘా ఎండీ పి. వి. కృష్ణా రెడ్డి అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీకి, ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో తలెత్తే రోడ్డు దిగ్బంధనాలకు చెక్ పెట్టేందుకు మేఘా–అనలాగ్ సంయుక్త భాగస్వామ్యం ఒక పక్కా యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో మేఘా పాత్ర అత్యంత కీలకం కానుంది. నగరంలోని సుమారుగా అన్ని ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లను ఒకే తాటిపైకి తెస్తూ యూనిఫైడ్ ఇంటెలిజెంట్ సిస్టమ్ నెట్‌వర్క్‌ను క్షేత్రస్థాయిలో మేఘా గ్రూప్ నిర్మించనుంది. అనలాగ్ సంస్థ అందించే ఏఐ సాఫ్ట్‌వేర్, హైవ్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా.. రోడ్లపై రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సిగ్నల్ టైమింగ్స్‌ను డైనమిక్‌గా మార్చే అత్యాధునిక హార్డ్‌వేర్, సెన్సార్లు, కెమెరాల గ్రిడ్‌ను హైదరాబాద్ వ్యాప్తంగా మేఘా తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో ఇన్స్టాల్ చేయనుందిఈ సరికొత్త ఏఐ సాంకేతికత పనితీరును పరీక్షించడానికి మేఘా–అనలాగ్ ఇప్పటికే హైదరాబాద్ నగరంలో క్షేత్రస్థాయి ట్రయల్స్ ప్రారంభించింది. తెలంగాణ సచివాలయం చుట్టూ ఉన్న 5 కిలోమీటర్ల పరిధిలోని అత్యంత కీలకమైన అంతర్గత మార్గాలలో ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను మేఘా గ్రూప్ రన్ చేస్తోంది. ఈ పరిధిలో ఏఐ అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా స్పందిస్తున్నాయి? వర్షాలు పడినప్పుడు నీటి నిల్వలను సెన్సార్లు ఎంత త్వరగా గుర్తిస్తున్నాయి? అనే అంశాలపై డేటాను సేకరిస్తున్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, దీనిని పూర్తిస్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి అంతటా విస్తరించడానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీని ద్వారా అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్ల కోసం ఆటోమేటిక్ 'గ్రీన్ కారిడార్' రూట్ క్లియరెన్స్ సిస్టమ్‌ను కూడా మేఘా అందుబాటులోకి తేనుంది. ఈ భారీ భాగస్వామ్యం కేవలం హైదరాబాద్ రోడ్లపై ట్రాఫిక్ సిగ్నల్స్ మార్చడానికే పరిమితం కావడం లేదు. తాము దేశవ్యాప్తంగా నిర్మిస్తున్న పవర్ గ్రిడ్స్, భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల మెయింటెనెన్స్, వాటర్ సప్లై సిస్టమ్స్‌లో కూడా ఈ ఫిజికల్ ఇంటెలిజెన్స్ ను వాడుతామని మేఘా సంస్థ వెల్లడించింది. నగరాల్లో భూగర్భ తాగునీటి పైప్‌లైన్లలో జరిగే లీకేజీలను ముందే గుర్తించడం, విద్యుత్ లోడ్‌ను బట్టి పంపిణీని ఆప్టిమైజ్ చేయడం, అలాగే తాము తయారు చేస్తున్న ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను కూడా ఈ ఏఐ నెట్‌వర్క్‌తో అనుసంధానించనున్నారు.




టాలీవుడ్‌లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. అదే సెన్సేషనల్ డైరెక్టర్ సుజిత్ తదుపరి సినిమా గురించి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో సినిమా ఉంటుందా..? లేక నేచురల్ స్టార్ నానితో ఉంటుందా..? అసలు సుజిత్ దారెటు? ఈ ప్రశ్నలు ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. 'రన్ రాజా రన్' వంటి కలర్ ఫుల్ బ్లాక్ బస్టర్‌తో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చాడు సుజిత్. తొలి సినిమాతోనే తన టేకింగ్ ఏంటో ప్రూవ్ చేసుకున్న ఈ యువ దర్శకుడు, ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సాహో' లాంటి భారీ బడ్జెట్ సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేశాడు. ఆ సినిమా విజువల్‌గా, స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా అదరగొట్టినా, బాక్సాఫీస్ దగ్గర మాత్రం మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. ఈ ఫలితంతో సుజిత్‌కు అవకాశాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

సరిగ్గా ఆ గడ్డు కాలంలోనే నేచురల్ స్టార్ నానితో ఒక ప్రాజెక్ట్ ఓకే అయింది. కానీ నాని తన వరుస సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ప్రాజెక్ట్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ గ్యాప్‌లోనే సుజిత్‌కు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ' సినిమా చేసే బంపర్ ఆఫర్ తలుపు తట్టింది. ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించి, పవన్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించాడు సుజిత్. 'ఓజీ' సక్సెస్‌తో సుజిత్ రేంజ్ అమాంతం పెరిగిపోయింది. టాలీవుడ్‌లో అతనికి విపరీతమైన ఫాలోయింగ్ వచ్చేసింది. సుజిత్‌కు వచ్చిన ఈ క్రేజ్ చూసి, నాని క్యాంప్ నుంచి మళ్లీ పిలుపు వచ్చింది. వెంటనే 'బ్లడీ రోమియో' అనే క్రేజీ టైటిల్‌తో సినిమాను అనౌన్స్ చేశారు. పూజా కార్యక్రమాలు కూడా చాలా గ్రాండ్‌గా జరిగాయి. దీనికి సంబంధించిన ప్రీ గ్లింప్స్ కూడా అదరిపోయే రేంజ్‌లో వచ్చింది. ఇక ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లడమే తరువాయి అనుకుంటున్న టైమ్‌లోనే కథ మరో మలుపు తిరిగింది. పవన్ కళ్యాణ్ నుంచి సుజిత్‌కు మళ్లీ పిలుపు వచ్చింది. ఈసారి ఏకంగా 'ఓజీ 2' కోసం. దీంతో సుజిత్ తన ఫోకస్ మొత్తం 'ఓజీ 2' వైపు షిఫ్ట్ చేశాడని ఇండస్ట్రీలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ తాజా పరిణామాలతో నాని 'బ్లడీ రోమియో' ప్రాజెక్ట్ దాదాపు ఆగిపోయిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరోవైపు నాని అభిమానులు మాత్రం సుజిత్ దర్శకత్వంలో తమ హీరోను నెవర్ బిఫోర్ యాంగిల్‌లో చూడాలని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పూర్తి చేయాలని వాళ్ళు కోరుకుంటున్నారు. కానీ ప్రాక్టికల్‌గా చూస్తే పరిస్థితులు వేరేలా ఉన్నాయి. నాని ప్రస్తుతం 'ద ప్యారడైజ్' సినిమా షూటింగ్‌తో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఆ సినిమా పూర్తి కావడానికి కనీసం మరో రెండు మూడు నెలల సమయం పట్టే ఛాన్స్ ఉంది. ఈ గ్యాప్‌లో సుజిత్ ఖాళీగా లేడు. 'ఓజీ 2'కి సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు. దానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా సైలెంట్‌గా మొదలయ్యాయి. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఒకటుంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో, ఉప ముఖ్యమంత్రి హోదాలో ఫుల్ బిజీగా ఉన్నారు. మరి ఇలాంటి సమయంలో ఈ ప్రాజెక్ట్ వెంటనే మొదలవుతుందా? లేక చాలా టైం పడుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇటు చూస్తే నాని 'ద ప్యారడైజ్' డిసెంబర్ కల్లా పూర్తయి రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఒకవేళ పవన్ కళ్యాణ్ డేట్స్ ఇప్పట్లో దొరకకపోతే, సుజిత్ మళ్లీ తన ట్రాక్ మార్చి ముందుగా నాని సినిమాను పూర్తి చేస్తాడా..? లేక పవన్ కోసమే వెయిట్ చేస్తాడా..? పవన్ ముందా.. నాని ముందా.. సుజిత్ వేయబోయే నెక్స్ట్ స్టెప్ ఏంటి? అనేది ఇప్పుడు టాలీవుడ్‌లో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.




నేచురల్ స్టార్ నాని 'ద ప్యారడైజ్' కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ మూవీ వల్ల నాని రెండు సినిమాలు వదులుకోవాల్సి వచ్చిందట. ఇదే ప్రస్తుతం సినీజనాల్లో డిస్కషన్‌గా మారింది. మరి ఇంతకూ నాని వదలు కొన్న ఆ సినిమాలేమిటో!?

**నిర్మాత కోసం..**

హీరో నాని తన 'దసరా' మూవీ దగ్గర నుంచీ గత యేడాది జనం ముందు నిలచిన 'హిట్–ద థర్డ్ కేస్' వరకు వరుసగా అలరిస్తూనే వచ్చారు. 'హిట్– 3' వచ్చేసి అప్పుడే ఏడాది దాటేసింది. అయినా నాని నుంచి మరో సినిమా వెలుగు చూడలేదని ఫ్యాన్స్ అంటున్నారు. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతోన్న 'ద ప్యారడైజ్' సినిమా పలు వాయిదాలు చూసింది. ప్రస్తుతం ఆగస్ట్ 21న విడుదలవుతోందని టాక్. ఈ మూవీ రిలీజై అన్ని పనులు పూర్తయ్యాక నాని హీరోగా సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' సెట్స్‌కు వెళ్ళనుందని తెలుస్తోంది. ఆ సినిమా వచ్చే యేడాది వేసవికి వెలుగు చూస్తుందని సమాచారం. అన్నీ బాగా జరిగి ఉంటే 'ద ప్యారడైజ్' సినిమా ఏప్రిల్‌లో వెలుగు చూడాల్సింది. అనివార్య కారణాలతో 'ద ప్యారడైజ్' మేకింగ్‌లో జాప్యం జరుగుతూ వస్తోంది. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. 'ద ప్యారడైజ్' డిలే కావడంతో నిర్మాతపై మరింత ఆర్థిక భారం పడినట్టే అని పరిశీలకుల మాట. ఆ కారణంగానే వేరే ప్రాజెక్ట్స్‌ను అంగీకరించకుండా నాని ఈ మూవీని పూర్తి చేశారని తెలుస్తోంది.

**అలా ఆ రెండు...**

అన్నీ సవ్యంగా సాగి ఉంటే నాని మరో రెండు సినిమాల్లో నటించాల్సి ఉంది. తనతో 'హాయ్ నాన్న' వంటి డీసెంట్ హిట్ తీసిన శౌర్యువ్ దర్శకత్వంలో ఓ సినిమాకు ఓకే చెప్పారు నాని. అయితే నాని 'ద ప్యారడైజ్' షూటింగ్ లోనే ఎక్కువ సమయం వెచ్చించాల్సి రావడంతో శౌర్యువ్ కథను పట్టాలెక్కించలేక పోయారు. అందువల్ల శౌర్యువ్‌ను వేరే అవకాశం వస్తే వెళ్ళమని నాని సూచించారు. అలా నాని కోసం శౌర్యువ్ తయారు చేసిన కథ ప్రస్తుతం విజయ్ దేవరకొండ చెంతకు చేరిందట. 'జై భీమ్' తమిళ డైరెక్టర్ టీజే జ్ఞానవేల్ కూడా నానికి తగ్గ ఓ సబ్జెక్ట్‌తో ఆయనను అప్రోచ్ అయ్యారు. అది కూడా నానికి బాగా నచ్చింది.. కానీ, 'ద ప్యారడైజ్' కారణంగా ఆలస్యమవుతోందని జ్ఞానవేల్ తోనూ సాగలేకపోయారు నాని. ప్రస్తుతం తన 'జై భీమ్'హీరో సూర్యతోనే జ్ఞానవేల్ ఓ కొత్త ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. అయితే నాని సబ్జెక్ట్‌కు, సూర్య సినిమా కథకు సంబంధం లేదని తెలుస్తోంది.

**ఏం చేస్తారో...!?**

'ద ప్యారడైజ్' అయ్యాక సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో'లో నటించనున్నారు నాని. అంతా బాగానే ఉంది, సుజీత్ కూడా మరోవైపు పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ–2' రూపొందించే ప్రయత్నాల్లో ఉన్నారు.




తమిళంలో ఎన్నో చిత్రాల్లో నటించి అలరించారు తెలుగు నటుడు శ్రీమన్. క్యారెక్టర్ ఆర్టిస్ట్ వందల చిత్రాల్లో నటించిన మాతృభాషలో సరైన అవకాశం రాలేదే అన్నది ఆయన బాధ. అనిల్ రావిపూడి ఆ కోరిక తీర్చి, ఆ బాధను తొలగించారు. హిట్ మెషీన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ హీరోలుగా తెరకెక్కుతున్న చిత్రంలో శ్రీమన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే వారం రోజులు షూటింగ్ కూడా చేశారు. ఈ మేరకు ఆయన అనిల్ రావిపూడికి కృతజ్ఞతలు చెబుతూ ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఏమన్నారంటే.. "నేను తెలుగు డైలాగ్‌లు మాట్లాడి రెండు మూడేళ్లు అవుతుంది. తమిళ సినిమాలు తెలుగులో డబ్బింగ్ అయితే నా క్యారెక్టర్‌కి నేనే డబ్బింగ్ చెప్పుకుంటాను. నేను తెలుగు అబ్బాయిని, తెలుగు మాట్లాడటం వచ్చు కాబట్టి.

# Cinema




ఇండస్ట్రీలో ఇప్పటికే బాబాయ్ – అబ్బాయ్ లు చాలామంది ఉన్నారు. పవన్ కళ్యాణ్ – రామ్ చరణ్, బాలకృష్ణ – ఎన్టీఆర్, వెంకటేష్–రానా.. ఇలా అన్న కొడుకులు హీరోలుగా మారడం. వారికి ఈ బాబాయ్‌లు సపోర్ట్ గా నిలవడం చూస్తూనే ఉన్నాం. ఇక తాజాగా ఇండస్ట్రీలో మరో బాబాయ్– అబ్బాయ్ వచ్చారు. వారే మహేష్ బాబు – జయకృష్ణ . మహేష్ అన్న రమేష్ కొడుకే జయకృష్ణ. అతను శ్రీనివాస మంగాపురం సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్న విషయం తెల్సిందే. ఆరెక్స్ 100, మంగళవారం చిత్రాల ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా అన్నీ బావుండి ఉంటే జులై 9 న ప్రేక్షకుల ముందుకు వచ్చేది. కానీ, కొన్ని కారణాల వలన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా మేకర్స్ శ్రీనివాస మంగాపురం జులై 30 న రిలీజ్ కానుందని అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు ఈ డేట్ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. దానికి కారణం.. అబ్బాయ్ డెబ్యూ సినిమా రిలీజ్ డేట్.. బాబాయ్ డెబ్యూ సినిమా రిలీజ్ డేట్ ఒకటే కావడం. మహేష్ బాబు.. బాలనటుడిగా కెరీర్ ని ప్రారంభించి రాజకుమారుడు అనే సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు తెరకెక్కించిన ఈ చిత్రంలో మహేష్ సరసన బాలీవుడ్ బ్యూటీ ప్రీతిజింటా నటించింది. ఈ సినిమా 1999 జూలై 30వ తేదీన రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. సరిగ్గా 27 ఏళ్ల తరువాత ఇదే డేట్ న శ్రీనివాస మంగాపురం రిలీజ్ అవుతోంది. ఇది యాదృచ్ఛికం అనడం కన్నా.. జయకృష్ణ లక్ అని చెప్పొచ్చు. బాబాయ్ కి కలిసివచ్చిన రోజునే అబ్బాయ్ కూడా వస్తున్నాడు అంటే.. సగం హిట్ అయ్యినట్టే అని ఘట్టమనేని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. కేవలం డేట్ ఒక్కటే యాదృచ్ఛికం కాదు. అప్పుడు రాజకుమారుడు సినిమాను నిర్మించిన అశ్వనీదత్ నే.. ఇప్పుడు శ్రీనివాస మంగాపురం సినిమాను సమర్పిస్తున్నారు. అంతేనా.. అప్పుడు బాబాయ్ పక్కన బాలీవుడ్ భామ ప్రీతి జింటా నటించింది. ఇప్పుడు అబ్బాయ్ పక్కన బాలీవుడ్ భామ రాషా తడానీ నటించింది. ఇలా ప్రతిదీ జయకృష్ణకు సెంటిమెంట్ గా మారింది. మరి ఈ డేట్‌తో బాబాయ్ లక్.. కొంచెమైనా అబ్బాయ్ కి వస్తుందేమో చూడాలి.




టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంతకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం నటనతోనే కాదు... తన అద్భుతమైన ఫిట్‌నెస్‌తోనూ మిలియన్ల మందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తోంది. తాజాగా సమంత షేర్ చేసిన ఒక జిమ్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. అందులో ఆమె చూపిస్తున్న డెడికేషన్ చూసి అభిమానులు ముక్కున వేలేసుకుంటున్నారు. 'సమంత నిజంగానే బంగారం' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

వైరల్ అవుతున్న ఈ వీడియోలో సమంత బేబి బంప్ తో ట్రైనర్ సాయంతో కఠినమైన వర్కౌట్ చేస్తూ కనిపించింది. స్ట్రాప్స్ పట్టుకుని, వెనక్కి వాలుతూ తన బాడీ వెయిట్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఆమె చేసిన ఎక్సర్‌సైజ్ అంత ఈజీ కాదు. చేతులు, భుజాలు, వీపు, కాళ్లను బలంగా మార్చే ఈ వర్కౌట్‌ను సమంత ఎంతో గ్రేస్‌ఫుల్‌గా, కాన్ఫిడెంట్‌గా పూర్తి చేసింది. ఈ ఎక్సర్‌సైజ్ ద్వారా ప్రెగ్నెన్సీలోనూ యాక్టివ్‌గా, ఆరోగ్యంగా ఉండాలనే సమంత డెడికేషన్ కనిపిస్తోందని అందరూ పొగుడుతున్నారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085